
అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 80 | బుధవారం 17 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# ఏమీ కాదు.. ధైర్యంగా ఉండు

## అభిమాని చిన్నారి నిరంజన్‌ను పరామర్శించిన పవన్ కళ్యాణ్

**ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా..**

**వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం**





**(అంకుశం, అమరావతి, జూన్ 17):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు మరోసారి మానవత్వా న్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదు గుదల లేని స్థితిలో, మంచాని కే పరిమితం అయిన యువ అభిమాని కోరికను మన్నించి స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక భరోసాతోపాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హనుమ కొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన చివరి కోరికగా పవన్ కళ్యాణ్‌ను కలవాలని అభిలషించారు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి బుధవారం స్వయంగా నిరంజన్ ఇంటికి వెళ్లారు. అతన్ని దగ్గరకు తీసుకుని పరామర్శించారు. తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్, మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? అతన్ని కాపాడుకోవడానికి ఏం చేయొచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఉంటాయని చెప్పి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. నిరంజన్ ఆరోగ్యం కోసం వరంగల్ విఖ్యాత భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయిస్తానని తెలిపారు. నిరంజన్ ను చూసేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ ఆతనితో చాలా సమయం గడిపారు. ఇంట్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ లేవలేని స్థితిలో ఉన్న అభిమానిని చూసి చలించిపోయారు. అతని మంచంపై కూర్చుని ఆత్మీయంగా హత్తుకున్నారు. నుదిటిపై ముద్దు పెట్టి ఆప్యాయంగా పలకరించారు. 'చిన్ననాటి నుంచి మీరంటే అభిమానం' అని నిరంజన్ చెప్పిన మాటలు విని కదలిపోయారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని అతనికి కప్పి, కళ్యాణం అక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమకు ఆలయంలో పూజ చేయించి కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ కళ్యాణ్ నేరుగా వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. పవన్ కళ్యాణ్ గారితోపాటు జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శంకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

# ఆర్జేడీగా బాధ్యతలు స్వీకరించిన పి. తిమ్మప్ప





**(అంకుశం, అమరావతి, జూన్ 17):**

సమాచార పౌర సంబంధాల శాఖ జోన్--2, విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (రీజినల్ జాయింట్ డైరెక్టర్) పి. తిమ్మప్ప బుధవారం అధికారికంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడుతూ... సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, తోటి అధికారులు, కార్యాలయ సిబ్బంది, జోన్ --2 పరిధిలోని - మిగతా2లో

## ఎల్‌నినో ప్రభావం.. పంటల మార్పిడిపై సీఎం చంద్రబాబు దృష్టి

**పంటల మార్పిడి అవకాశాలను పరిశీలించాలని సూచన**

**ప్రకృతి సేద్యం వైపు రైతులను ప్రోత్సహించాలని ఆదేశం**

**పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై సమావేశాలకు నిర్దేశం**

**కష్టకాలంలో రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ**



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ, ఉద్యానవనం, ఆక్వా రంగాలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, పంట మార్పిడి దిశగా రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతులను పెద్ద ఎత్తున ప్రకృతి సేద్యం వైపు మళ్లించేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా, ఈ అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి చైతన్య కార్యక్రమాల్లో తాను కూడా స్వయంగా పాల్గొంటానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతులు శాస్త్రీయ విధానాల్లో సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# యోగాతో మానసిక ప్రశాంతత

## రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం డైరెక్టర్ జనరల్ త్రివిక్రమ్ వర్మ

**(అంకుశం, అమరావతి, జూన్ 17):**

యోగా సాధన ద్వారా శారీరక దఢత్వంతోపాటు మానసిక ప్రశాం తత, ఆరోగ్యకర జీవనశైలి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు)(ఎస్పిఎఫ్)డైరెక్టర్ జనరల్ డా.సియం.త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు. ఈనెల 21వతేదీ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కుని బుధవారం విజయవాడ ఇబ్రహీంపట్నం లోని డా.నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లో రాష్ట్ర ఎస్పిఎఫ్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో - మిగతా2లో



# మిషన్ గోదావరి క్లీన్ ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు

**గ్రీన్ ఇండియా మిషన్ కింద గ్రేట్ గ్రీన్ వాల్ కి సహకారం**

**8 విజ్ఞప్తులకు కేంద్రం నుంచి సానుకూల స్పందన**

**కేంద్ర అటవీ పర్యావరణ శాఖల మంత్రితో భేటీ తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**(అంకుశం, అమరావతి, జూన్ 17):**

మిషన్ గోదావరి క్లీన్ ప్రాజెక్టు మద్దతుగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రంగంలోకి దిగనుంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పుష్కరాల నేపథ్యంలో గోదావరి కాలుష్య నివారణకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరిన వెంటనే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుల్ని పంపి కాలుష్య నివారణ చర్యలకు సహకరించేందుకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అంగీకారం తెలిపినట్టు చెప్పారు. అటవీశాఖ కామన్ ఫెసిలిటీ సెంటర్ నూతన అరణ్యారామం నిర్మాణంతోపాటు బేస్ క్యాంపుల పెంపు, గ్రేట్ గ్రీన్ వాల్ కి మద్దతు, ఒడిశా నుంచి - మిగతా2లో



# కేసీఆర్ వి స్కీంలు.. రేవంత్ వి స్కాంలు..

## రైతులు, పేదలంటే రేవంత్ కి మనసు్స లేదన్న హరీష్ రావు

**కమీషన్ల పనులే రేవంత్ చేపడుతున్నాడు**

**మంత్రులు పొన్నం, అడ్లూరికి వారి శాఖల్లో ఏం జరుగుతుందో తెలియదు..**

**తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ మళ్లీ గెలువాలి**



**తిమ్మాపూర్ :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహాక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మీ లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే... సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు.

జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమీషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమీషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు.

ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంభాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వద్దుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు.

### డిస్కం బూతం రాబోతుంది...

కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని అన్నారు.

### రీఎంబర్స్ మెంట్..

రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవంల 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు.

### రిజర్వార్ల ఘనత మాదే...

తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందంచినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు.

### మన ఓట్లు జాగ్రత్త...

ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమీషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. మన ఓట్లు పోకుండా చూసుకోవాలని, రివిజన్ విషయంలో ఓట్లు కోల్పోతే అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, అప్పీలు ద్వారా ఓటు హక్కు తెచ్చుకోవచ్చన్నారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, శేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, ఏకానందం, నాయిని వెంకట రెడ్డి, రవీంధర్ రెడ్డి, వెంకన్న, మహిపాల్, రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం

## ఓ వైపు ఎండలు... మరో వైపు వానలు

**హైదరాబాద్ :** గాణ ప్రభుత్వం అప్రమత్తం అయింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో సాయంత్రం తరువాత ఒకట్రెండు చోట్ల వర్షం పడే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఎల్ నినో ప్రభావంతో జూన్ 15 దాటినా కూడా ఏపీ, తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. ఇంకా తెలుగు రాష్ట్రాల్లో ఏసీలు, కూలర్లు వాడుతుండటమే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.

### 19 నుంచి వారం రోజులు భారీ వర్షాలు

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరిస్తున్నా యి. బుధవారం, గురువారాల్లో ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ 19వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని, వారం రోజులపాటు ఈ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. జూన్ 1 నుంచి జూన్ 15 వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా.. ప్రస్తుతం 10 శాతం లోటుతో 49.2 మి.మీ నమోదైందని తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికలతో అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాం తాలను ముందుగానే గుర్తించి, ప్రజల ప్రాణాలు, ఆస్తులను



కాపాడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

### ఓవైపు వర్షాలు.. మరోవైపు వడగాల్పులు

రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు భారీ వర్షాల హెచ్చరికలు ఉన్నప్పటికీ సోమవారం నాడు ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లోని పలు మండలాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయి. ఈ జిల్లాల్లో సాధారణం కంటే 4.6 డిగ్రీల వరకు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్, మహబూబ్‌నగర్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ సాధారణం కంటే 3 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. నేడు (జూన్ 16న) కూడా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల వడగాలులు వీచనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, నిన్న గరిష్టంగా వికారాబాద్ జిల్లా రాపోలులో 4.4 సెం.మీ. వర్షపాతం నమోదయింది.

### ఏపీలో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. కొన్నిచోట్ల తీవ్రమైన ఎండలు

ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం వేగంగా మారుతోందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక కోస్తాంధ్రలోని మిగిలిన జిల్లాలతో పాటు రాయలసీమ పరిధిలోని చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో పిడుగులు పడే తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. అంతకుముందు సోమవారం నాడు కూడా ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే.మరోవైపు రాష్ట్రంలో ఎండల ప్రభావం కూడా గట్టిగానే ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అనవసరంగా బయటకు రాకూడదని, ఒకవేళ అత్యవసర పనులపై బయటకు వెళ్లాల్సి వస్తే చెవుల్లోకి నేరుగా వేడిగాలి వెళ్లకుండా తలకు గుడ్డ కట్టుకోవడం లేదా టోపీలు ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

-మొదటిపేజీ తరువాయి

"యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని ఎస్పిఎఫ్ డైరెక్టర్ జనరల్ డా.సియం త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ దైనందిన జీవితంలో పోలీసు సిబ్బంది ఎదుర్కనే మానసిక శారీరక ఒత్తిడిల నుండి ఉమశమనం పొందేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా పోలీస్ సిబ్బంది అంతా నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు.యోగా సాధనతో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం తోపాటు,ఫిట్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు సహకారం అందించబడుతుందని డిజి త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు. అంతేగాక "యోగా శారీరక,మానసిక ఆరోగ్యానికి బలమైన పునాది వంటిదని నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక మానసిక, శారీరకపరమైన ఒత్తుడుల నుండి ఉపశమనం పొందవచ్చని డా.త్రివిక్రమ్ వర్మ అన్నారు. కావున ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. 'యోగాంధ్ర" కార్యక్రమం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించు కుని క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం మనందరి బాధ్యతని ఎస్పిఎఫ్ డిజి డా.త్రివిక్రమ్ వర్మ స్పష్టం చేశారు.ఈ యోగాంధ్ర కార్యక్రమంలో సుమారు 350 మందికి పైగా ఎస్పిఎఫ్ పోలీస్ సిబ్బంది, ఇతరులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు అభ్యసించారు. ఎస్పిఎఫ్ జోనల్ కమాండెంట్ ముద్దాడ శంకర్ రావు, డా.ఎన్టిటిపిఎస్ ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ కమాండెంట్ టి.కష్ణమాచారి వారి ఆధ్వర్యంలో ఈ"యోగా ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ జనరల్ రామి రెడ్డి,డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ సిఇ శివ రామాంజనేయులు,ఆంధ్రప్రదేశ్ సచివాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారి మల్లికార్జున రావు,ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ కే. శ్రీనివాసులు, విజయవాడ గన్నవరం అంతర్జాతీ విమానాశ్రం అసిస్టెంట్ కమాండెంట్ ట్.కె రావు, విజయవాడ గార్డ్స్ అసిస్టెంట్ కమాండెంట్ పి.హేమసుందర రావు,యోగ గురువు లంకె జనార్ధన్, ఇన్సపెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జేడీగా బాధ్యతలు స్వీకరించిన పి. తిమ్మప్ప

-మొదటిపేజీ తరువాయి

డి.ఐ.పి.ఆర్.ఓ లు , డిప్యూటీ డైరెక్టర్లు, డీఈ లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఏఈ లు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారుల (డీఐపీఆర్వోలు) , పిఆర్వోలు , ఇంజనీరింగ్ సిబ్బంది సహకారం, సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల ప్రచారాన్ని మరింత సమర్ధవంతంగా, ప్రజలకు చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు కషి చేస్తానని పి. తిమ్మప్ప తెలియజేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జర్నలిజం లో పీజీ పూర్తి చేసి ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా 1996 లో సమాచార శాఖ పిఆర్వో గా చేరిన తరువాత 30 సంవత్సరాల సర్వీసులో అనంతపురం, కడప, కర్నూలు, తిరుపతి, తిరుమల, చిత్తూరు, హైదరాబాద్ సెక్రటేరియట్ లో పనిచేసారు. సమాచార శాఖ అప్పటి మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఓఎస్డీ గా, సమాచార శాఖ కమిషనరేట్, కాకినాడ ఐ అండ్ పీ ఆర్ డీడీ గా పలు హోదాల్లో పనిచేయడంతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ఉత్తమ అధికారిగా, 15 సార్లు ఉత్తమ అధికారిగా వివిధ కలెక్టర్ల నుంచి అవార్డులు పొంది, ఇటీవల జేడీ గా ప్రభుత్వ ఉత్తర్వులతో పదోన్నతి, పోస్టింగ్ ఆర్డర్స్ తో ఆర్ జె డి జోన్ --2 గా ఉమ్మడి కష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని 8 జిల్లాలకు సమాచార శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయ అధికారులతో, సిబ్బందితో సమావేశమై, ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, శాఖా పరమైన ప్రాధాన్యత అంశాలపై సమీక్ష నిర్వహించి, సమన్వయంతో పనిచేసి శాఖ పనితీరును మరింత మెరుగుపర్చాలని పి. తిమ్మప్ప సూచించారు.

## మిషన్ గోదావరి క్లీన్ ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు

-మొదటిపేజీ తరువాయి

కుంకీ ఏనుగులు, మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 50 అడవి దున్నలు రాష్ట్రానికి రప్పించేందుకు సహకారం, తగ్గుతున్న ఆడ పులుల పెంపు చర్యలు తదితర 8 అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించినట్టు తెలిపారు. మంగళవారం ఉదయం కేంద్ర అటవీ పర్యావరణ, వాతావర ణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సమావేశం అయ్యారు.

అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ "ఇటీవల అటవీ శాఖలో అరణ్యారామం పేరిట నిర్మించ తలపెట్టిన కామన్ ఫెసిలిటీ సెంటర్ అరణ్యంకు అనుమతులు మంజూరు చేసినందుకు భూపేంద్ర యాదవ్ గారికి కతజ్ఞతలు తెలిపేందుకు వచ్చాం. దీంతో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖకు సంబంధించి 8 అంశాలకు మద్దతు కోరాం. నూతన అరణ్యం భవన్ లో మానవ వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం హనుమాన్ మానిటరింగ్ సెంటర్, గ్రేట్ గ్రీన్ వాల్ పర్యవేక్షణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ వంటి అత్యాధునిక విభాగాలు ఏర్పాటు కానున్నాయి. వీటితో పాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చేస్తున్న ఏనుగుల రాకపోకల మానిటరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాం. దీని వల్ల ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించే అవకాశం లభిస్తుంది. దీనితో పాటు నాగార్జున సాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో బేస్ క్యాంపులు పెంచుకునేందుకు అనుమతి కోరాం. ప్రస్తుతం 90 బేస్ క్యాంపులు ఉండగా ఆ సంఖ్యను 150కి పెంచుకోవాల్సి ఉంది. అందుకోసం 300 మంది గార్డ్స్ అదనంగా అవసరం అవుతారు. గార్డ్స్ గా స్థానిక చెంచు యువతే ఉంటారు. వారు అడవుల్లో సులభంగా తిరిగేందుకు ద్విచక్రవాహ నాలు సహా బేస్ క్యాంపుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి మద్దతు ఇచ్చేందుకు భూపేంద్ర యాదవ్ అంగీకారం తెలిపారు.

## నోట్ల కట్టలపైనే నరహరి నిద్ర

**హైదరాబాద్ :** తనిఖీలు చేపట్టారు. ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇళ్లు, ఆస్తులపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో ఉదయం నుంచే నరహరి నివాసాలు, కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాకలో ఉన్న నరహరి నివాసంతో పాటు ఆయన ఆఫీసు, బంధువుల ఇళ్లు, సన్నిహితుల ఇళ్లు సహా మొత్తం 11 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో మెరుపు దాడులు చేశారు.ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇంట్లో భారీగా నగదు లభ్యమైంది. దాదాపు 1.10కోట్ల నగదును ఏసీబీ గుర్తించింది. పడక గదిలో బెడ్ కింద నగదు స్వాధీనం చేసుకున్నారు. నోట్ల కట్టలను బెడ్ గా చేసుకుని అధికారి నిద్రిస్తున్నాడని గుర్తించిన ఏసీబీ అధికారులు షాకవుతున్నారు. ఏసీబీ అధికారులు ఈ సోదాల్లో భాగంగా నరహరి ఇళ్లలో లభ్యమైన భారీ నగదు, బంగారు ఆభరణాలు, విలువైన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలోని ఏసీబీ ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ప్రభుత్వ ఉన్నతాధికారి నివాసంలో ఒకేసారి ఇన్ని చోట్ల ఏసీబీ దాడులు జరగడం రెవెన్యూ, భూ సర్వే విభాగాల్లో కలకలం రేపుతోంది. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.తెలంగాణ రెవెన్యూ శాఖలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కే. వంశీ మోహన్ ఇళ్లపై ఏసీబీ అధికారులు భారీ దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా హైదరాబాద్ సహా 8 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు జరిగాయి. గతంలో శేరిలింగంపల్లి ఆర్డీవోగా పనిచేసిన సమయంలో వంశీ మోహన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి వందల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. పిగ్లీపురంలో 8 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసి తన మామ పేరిట రిజిస్ట్రేషన్ చేయించడం, మ్యుటేషన్ల కోసం రియల్టర్ల నుండి తన బంధువుల పేర్లపై 10 ప్లాట్లను గిఫ్ట్ డీడ్ల రూపంలో ముడుపులుగా తీసుకోవడం వంటి కీలక అక్రమాలను అధికారులు గుర్తించి, ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## వరంగల్ కు పవన్

**వరంగల్:** పవన్ కళ్యాణ్ తెలంగాణ గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. ఈ పర్యటనకు ఒక ప్రత్యేకమైన, భావోద్వేగ కారణం ఉంది. బుధవారం రోజు వరంగల్ హనుమకొండలో మృత్యువుతో పోరాడుతున్న తన వీరాభిమాని నిరంజన్ చివరి కోరిక మేరకు పవన్ కళ్యాణ్

# గ్రామీణ ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి :రాంజీ స్కీమ్ రద్దు చేయాలి

**– ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం**

**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా, జూన్:17:**శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప, జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప గ్రామీణ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలోసందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని రాంజీ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేని సమయంలో లక్షలాది మంది పేదలకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ పథకాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కొరత సృష్టించి కార్మికులకు ఇబ్బందులు



కలిగిస్తున్నాయని విమర్శించారు.

ఉపాధి కూలీలకు చెల్లిస్తున్న వేతనాలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా లేవని, కనీసం రోజుకు రూ.800 వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనేక వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,కూలీలకు సంవత్సరానికి ఎక్కువ పనిదినాలు కల్పించాలని కోరారు. పనిస్థలాల్లో త్రాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స మందులు,మెడికల్ కిట్లు, పనిముట్లు తదితర మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వేసవి కాలంలో తీవ్ర ఎండల కారణంగా కూలీలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, పనిస్థలాల్లో ప్రత్యేక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామీణ పేదల జీవన భద్రత కోసం ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ షేక్షవలి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, రాములు, ఆంజనేయులు గ్రామీణ ఉపాధి కూలీలు శంకర్ రెడ్డి,ఆంజనేయులు శ్రీరాములు,కుల్లయప్ప చిన్న కృష్ణమ్మ,వాణి పద్మావతి,చెన్నమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ ఆధార్ నమోదుపై కఠిన చర్యలు తప్పవు...

**– జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ హెచ్చరిక**

**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 17:** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాలలోఆధార్ కేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా పారదర్శకంగా, వేగవంతంగా అన్నిరకాలసేవలుఅందించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సూచించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపు చంద్రా హాస్పిటల్ పక్కన పి. ఆర్. రెసిడెన్సి భవనంలోనూతనంగాఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజలకు,వృద్ధులు ,మహిళలు విద్యార్థులకు మరియు గ్రామీణ ప్రాంతాల వారికి ఆధార్ సేవలను బాధ్యతా యుతంగా అందించాలని తెలిపారు. ఎవరైనా తప్పుడు ధ్రువీకరణ పత్రాల తో నకిలీ ఆధార్నమోదుకు ప్రయత్నించినప్పుడు అట్టివారిని గుర్తించి ఆ కేసులను తన దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రస్తుతం ఈ కేంద్రం ఏర్పాటు వలన ఆధార్ సేవల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యాధునిక డిజిటల్ సేవలు ఇకపై అనంతపురం నగరంలోని ఈ కేంద్రంలో ప్రజలకు చేరువగా ఉంటాయని తెలిపారు. విజయవాడ,వైజాగ్,కాకినాడ, మచిలీపట్నం, ప్రకాశం వంటి నగరాల్లో అందించే విధంగా





ఈ ప్రాంత ప్రజలకు కూడా ఆధార్ సేవలు విస్తరించబడినందున ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 9:30 గం"ల నుండి సాయంత్రం 5.30 గం" ల వరకు ఈకేంద్రంపనిచేస్తుందని ముఖ్య పండుగ రోజుల్లో తప్పమిగతా దినాలలో ఎలాంటి సెలవులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఈ కేంద్రం ఉంటుందన్నారు. ప్రస్తుత ఈ ఆధార్ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు, మొబైల్ నంబర్ లింకింగ్ ,చిరునామా మార్పు మరియు బయోమెట్రిక్ అప్డేట్లు వంటి అన్ని రకాల సేవలు లభిస్తాయని తెలిపారు. అనంతపురం నగరంలో ప్రజలకు అనుకూలమైన ప్రాంతంలో ప్రస్తుత యుఐడిఎఐ ఆధార్ సేవలను ప్రజలకు చేరుగా చేయడంలో కృషిచేసిన అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆధార్ కేంద్రానికి వచ్చే సందర్శకులను మర్యాదగా మాట్లాడి వారి ఇబ్బందులను గుర్తించి ఎలాంటి సమస్యలు లేకుండా అత్యంత మెరుగైన మరియు పారదర్శకమైన సేవలు అందించాలని కేంద్ర నిర్వాహకులకు సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్, టోకన్ విభాగాలు మరియు ఆధార్ నమోదు కౌంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన ఆధార్ అప్డేట్ ను పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమంలో యు ఐ డి ఎ ఐ పర్యవేక్షణ అధికారి జావీద్, ప్రోటీన్ టెక్నాలజీస్ సంస్థ రీజనల్ మేనేజర్ మహదేవ్ ,ఆపరేషన్ మేనేజర్ ప్రసాద్,అనంతపురం తాసిల్దార్ రాజా, త్రీ టౌన్ ఎస్ఐ నరసింహులు, ఆధార్ కేంద్రం ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం వైసీపీ నిరసనలు..

**– ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్**

అనంతపురం అర్బన్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే, వైసీపీ నాయకులు తమ ఉనికి కోసం మాత్రమే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారు . అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన మూడవ బుధవారం సందర్భంగా పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, కార్పొరేషన్, డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు. ఈ నెల 19న నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశం, గత రెండు బుధవారాల్లో జరిగిన సమావేశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూల నాగరాజు





దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజులపాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న జరిగే జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొననున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. కష్టపడిన వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఎదుర్కొన్న కష్టాలను కార్యకర్తలు మరవొద్దని, వైసీపీ నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం చేస్తున్న నిరసనలను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ నెల 19న జరగనున్న జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పూల నాగరాజు గారు పిలుపునిచ్చారు.

## బీహార్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి 15 ఎకరాల భూమి కేటాయింపు

**– బీహార్ ప్రభుత్వానికి టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు కృతజ్ఞతలు**



**అంకుశం న్యూస్ తిరుమల జూన్ 17:** ఉత్తర భారత దేశంలో సనాతన ధర్మ ప్రచారానికి, శ్రీవారి భక్తులకు ఆధ్యాత్మిక సేవలను మరింత చేరువ చేయడానికి మరో కీలక అడుగు పడింది. బీహార్ రాజధాని పాట్నా సమీపంలో గంగా నది తీరానికి దగ్గరగా, జాతీయ రహదారి పక్కన శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం బీహార్ ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి, శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో బీహార్ చీఫ్ సెక్రటరీ అమృత్ ప్రత్యయ్ పాల్గొన్నారు. ప్రతిపాదిత ఆలయ ప్రాంగణంలో ప్రధాన దేవాలయంతో పాటు కళ్యాణ మండపం, పుష్కరిణి, యాత్రికుల సౌకర్యాలకు అవసరమైన ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టనున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం ద్వారా సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తరించాలనే లక్ష్యంతో టీటీడీ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో అన్ని రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కార్యాచరణ కొనసాగుతోంది.

# రోజ్‌గార్ యోజన లబ్ధిదారులకు 19న ప్రోత్సాహకాల పంపిణీ

**-- విజయవాడలో జోనల్ స్థాయి కార్యక్రమం నిర్వహణ**

**(అంకుశం, అమరావతి, జూన్ 17):** ఉపాధి కల్పనను ప్రోత్సహించడం, యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడం, సామాజిక భద్రత పరిధిని విస్తరించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన కింద లబ్ధిదారులకు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఈపీఎఫ్ఓ, అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఆంధ్రా ప్రభు, ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్--ఐఐ అబ్దుల్ ఖాదర్ లు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఉపాధి కల్పనను ప్రోత్సహించడం, ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆర్థిక వ్యవస్థలో అన్నిరంగాల్లో, ముఖ్యంగా తయారీ రంగంపై ప్రత్యేక దష్టి సారించి సామాజిక భద్రతా పరిధిని విస్తరించడం అనేలక్ష్యాలతో, భారత ప్రభుత్వం "ప్రధాన మంత్రి వికసిత్భారత్రోజ్‌గార్యోజన" ను ప్రవేశపెట్టింది. దీనిని గతంలో "ఉపాధి ఆధారిత ప్రోత్సాహక" పథకం అని పిలిచేవారు. ఈ పథకం కింద, మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి ఒక నెల వేతనం రూ.



15,000/-- వరకు అందజేయబడు తుంది. అదనపు ఉపాధిని కల్పించినందుకు యజమాను లకు కూడా ప్రోత్సాహకాలు అందించబడ తాయి. తయారీ రంగంలో అయితే, ఈ ప్రయోజనాలు మరింత కాలం అందేఅవకాశం కల్పించబ డింది. మొత్తం రూ. 99,446 కోట్ల కేటాయింపుతో, లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అమలు చేయబడుతోంది. వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నారు. 1ఆగస్టు 2025 నుండి 31జూలై 2027 వరకు సష్టించబడే ఉద్యోగాలకు ఈపథకం కింద ప్రయోజనాలు వర్తిస్తాయి.

## పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించండి సిఐటియు



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,ఓడి చెరువు, జూన్: 17:**ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్మికుల పెండింగ్ లో ఉన్న ఐదు నెలలజీతాలను చెల్లించాలని ఎంపీడీవో శివరాం ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వివి రమణ,కుళ్లాయప్ప రైతు సంఘం రామిరెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న ఎటువంటి గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేదు జీవన ఉపాధి కష్టంగా మారిందని దయవుంచి పెండింగ్ లో ఉన్న జీతాలను మంజూరు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో పంచాయతీ పనులు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంజనప్ప,శ్రావణి, దిలీప్,నాగమ్మ, గంగలప్ప,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసిన నాల్గవ పట్టణ నూతన సి.ఐ. మస్తాన్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 17:** అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మస్తాన్ ఈరోజు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ జగదీష్ సి.ఐ మస్తాన్ కు పలు సూచనలు చేశారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ?శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని?.. .రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, ?ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.

## ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్త పూజారి కిష్టప్ప ని పరామర్శించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి,జూన్:17:**కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాల నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం పాలనపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి పుట్టపర్తి కి బయలుదేరి వెళుతున్న తనకల్లు మండలం చీకటిమాని పల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ప్రయాణిస్తున్న ఇనోవా వాహనం అదుపుతప్పి కదిరి న్యూ బైపాస్ రోడ్డు నందు ప్రమాదానికి గురికావడం జరిగింది.ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తలు 5మందికి గాయాలు అవ్వడంతో పూజారి కిష్టప్ప ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతున్న పూజారి కిష్టప్ప ని పరామర్శించి డ్యూటీ డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలని వారి కుటుంబ సభ్యులుకు దైర్యం చెప్పి అండగా ఉంటానని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ కల బలిజ విద్యార్థులకు 'కాపునాడు' ఘన సత్కారం..!

**– పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఆత్మీయ అభినందన...!**

**– బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి.**

**– ఇటికింటి మహేష్ కాపునాడు సత్యసాయి జిల్లా అధ్యక్షులు.**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 17:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బలిజ సామాజిక వర్గ విద్యార్థులకు పుట్టపర్తి పట్టణంలో ఘనంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పదవ తరగతిలో 450 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ నేతృత్వంలో ఈ సన్మాన వేడుక అత్యంత వైభవోపేతంగా జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రం చైర్మన్ రవికాంత్ రమణ, కాపునాడు రాయలసీమ అధ్యక్షులు శ్రీ పూల పాండురంగయ్య,జనసేన పార్టీ నాయకులు తోట్ల గంగాధర్, మరియు పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేకపోయినా, ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా బలిజ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణమన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు కాపునాడు సంస్థ తరఫున ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో పాటు ఉన్నత చదువులకు ఉపయోగపడేలా నగదు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. స్వసమాజానికి చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇలాంటి ఆర్థిక భరోసా ఇవ్వడం వల్ల వారి భవిష్యత్తుకు ఎంతో ఊతం లభిస్తుందని, సమాజ సేవలో కాపునాడు ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాపునాడు పెనుగొండ హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు చందూరి నరేంద్ర రాయల్, SR మహేష్ కుమార్, బలిజ విశ్వనాథ్ కదిరి గవ్వల శ్రీనివాసులు, రమేష్ బాబు, కొనకం పుల్లయ్య, కైవారం రవి ధర్మవరం బలిజ సంఘం అధ్యక్షులు శ్రీరాములు పాలగిరి నాగభూషణ, శంకర చిన్న రాయల్ ప్రవీణ్ హరీష్ గాజుల కార్తీక్ పుట్టపర్తి గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పరిటాల సునీత

**– నసనకోట ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఇక నుంచి ఇంటర్మీడియట్**

**– జీ.ఓ విడుదల చేసిన ప్రభుత్వం.. అడ్మిషన్లు ప్రారంభం**

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 17 :** రాప్తాడు నియోజకవర్గం లో పరిటాల సునీత విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నారు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వంతో చర్చలు జరిపి అనేక చర్యలు తీసుకోవడంలో భాగంగా నసనకోట ఎం జి పి బాలికల పాఠశాలకు ఇంటర్మీడియట్ అవకాశం లభించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానిక శాసన సభ్యురాలు పరిటాల సునీత శభాష్ అంటూ నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు నియోజకవర్గంలోని బాలికలకు ఇంటర్మీడియట్ చదువుకోవడానికి ఇదొక మంచి అవకాశం గా ప్రజలు భావిస్తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలించింది. వెనుకబడిన ప్రాంతమైన రామగిరి మండలంలో విద్యార్థినులకు ఇక నుంచి ఇంటర్మీడియట్ స్థానికంగానే చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. రామగిరి ప్రాంతంలో చాలా ఏళ్లుగా పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉండేది. రెసిడెన్షియల్ విద్య లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పదవ తరగతి తర్వాత చదువు మాన్పించే పరిస్థితి కనిపించేది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల రవీంద్ర ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు అవకాశం కల్పించాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం జీఓ నెం.6ను విడుదల చేసింది. జీ.ఓ ప్రకారం ఈ విద్యాసంత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎంపీసీ–40, బైపిసి–40 సీట్లతో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. 10వ తరగతిలో 5వందలు ఆపై మార్కులు వచ్చిన వారు దరఖాస్తు







చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అన్నది ఈ ప్రాంత ప్రజల కల అని అన్నారు. ఇందుకోసం తాము చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. గతంలో విద్యార్థినులు 10వ తరగతి తర్వాత చదువు మానేసే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇప్పటికే ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు చదువుల్లో రాణిస్తున్నారని.. పదవ తరగతిలో కూడ మంత్రి మార్కులు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు ఎమ్మెల్యే సునీత సూచించారు....

# డాక్ట రేట్ కి ఎన్నికైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

**అంకుశం న్యూస్ ప్రకాశం జులై 17 :** గిద్దలూరు కలసపాడు గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు నేను గత 35 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలలో నిరంతరం సేవలు అందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారికి గౌరవ డాక్టరేట్ కు ఎన్నిక చేశారని తెలిపారు. ఆధ్యాత్మికంగా సామాజికంగా సేవలలో భాగంగా అనాథశవాలకి అంత్యక్రియలు మొక్కలు నాటే కార్యక్రమం పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి దాతల సహాయంతో అందించటం అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలకు ఉత్తమ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం నిరుపేదలుగా ఉండి నడవలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్యం చేపించటం ఆదరణ లేని అవ్వ తాతలకు అనాథ సేవాశ్రమాలలో చేర్పించటం అందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాలు ప్రకృతి సముతుల్యంగా ఉండడం కోసం ప్లాస్టిక్ నివారణ మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం పేదవారు కడుపేదవారు ఆదరణ లేని వారికి ప్రతి సోమవారం గిద్దలూరులోని కాశి నాయన గుడి ఆవరణమునందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం వీటితోపాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా గౌరవ డాక్టరేట్ కు ఎన్నిక చేసారని తెలిపారు. గౌరవ డాక్టరేట్



తమిళనాడు రాష్ట్రానికి చెందిన పర్యాటక కేంద్ర మైన ఊటీ నగరంలో ఈ నెల 20 వ తేది ఉదయం జిమ్ పార్క్ హోటల్ ఊటీ శర్దన్ రోడ్ నీలగిరీష్ నందు అందుకోవాల్సి ఉంటుందని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు నాకు అవార్డు రావడానికి సహకరించిన ఆకృతి ఎస్ఎస్ఎఫ్ చైర్మన్ కటారి రమాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు గౌరవ అతిథులు చే డాక్ట రేట్ అందుకోవాల్సి ఉందన్నారు ఈ డాక్టరేట్ మా గురుదేవులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక గురువు పరమ పూజ్య శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీకి మా తల్లిదండ్రులకు నాకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న గౌరవ పెద్దలకు అన్న తమ్ముల్లకు మా బిడ్డలకి తోటి ఏ ఓ ఎల్ టీచర్స్ కి అంకితమిస్తున్నామని బి యస్ నారాయణ రెడ్డి తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వావలంబన లక్ష్యం

**– ఆర్ఎస్ఈఎస్టీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**– ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి**

**అంకుశం న్యూస్ నంద్యాల్ జూన్ 17:** గ్రామీణ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి లు అన్నారు.

బుధవారం నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈఎస్టీఐ (RSETI - Rural Self Employment Training Institute) శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూల్ రీజినల్ హెడ్ డి. అనిల్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని శిక్షణా సదుపాయాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ – RSETIలో గ్రామీణ నిరుద్యోగ యువత శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు. "ప్రభుత్వ పథకాలు, బ్యాంకుల సహకారంతో గ్రామీణ నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా RSETI కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆధునిక అవసరాలకు






అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా యువతను స్వయం ఉపాధి వైపు మళ్లించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకుల ఆర్థిక సహకారం మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సమన్వయం చేస్తూ గ్రామీణ నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలను చూపడంలో ఆర్ఎస్ఈఎస్టీఐ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని అన్నారు. శిక్షణ పొందిన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు.

నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, '»RSETI ద్వారా గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, బ్యాంకు రుణ సహాయంతో స్వయం ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ »RSETI సంస్థ ద్వారా మరింత మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని అన్నారు. గ్రామీణ యువతకు ఉచితంగా వృత్తి, నైపుణ్య శిక్షణ అందించి, అనంతరం బ్యాంకుల రుణ సహాయంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఆర్ఎస్ఈఎస్టీఐ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాలో మరింత మంది యువత, మహిళలు ఆర్థికంగా బలోపేతమై తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడతారని ఆశాభావం వ్యక్తం చేశా

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అంకుశం న్యూస్ మడకశిర జూన్.17** :మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కార్మికులు ఎదు ర్కొంటున్న ప్రధాన సమస్య లను ప్రభుత్వం వెంటనే చొ రవచూపి పరిష్కారం చూ పాలని మున్సిపల్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యద ర్శి లక్ష్మీనారాయణ డిమాం డ్ చేశారు.బుధవారం కార్మి కుల సమస్యలను పట్టణం లోని నగర పంచాయితీ కా ర్యాలయం ముందు సిఐటి యు ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్మి కులు ఆందోళ న బాట పట్టారు.ఈ సంద ర్భంగా లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లిం చాలనిపేర్కొన్నారు.అదేవిధంగా మున్సిపల్ కార్మికుల ప్రధాన సమస్యలను పరి ష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలుచేశారు.ఇప్పటివరకు మడక శిర మున్సిపాలి టీలో పనిచేస్తూ మృతి చెం దిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాల ని పలుమార్లు అధికారుల ను కోరినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగు లకు బెనిఫిట్స్ కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా అది నేటికిని అమలుకు మాత్రం నోచుకో కపోయిందని ఆరోపించారు .మరోవైపు, కుంటి సాకులు సాకు చూపుతూ అందించా ల్సిన కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించకపోవ డంతో ఇప్పుడున్న పరిస్థితు ల్లో బడుగు జీవులు బతికే దిఎట్లాఅనిప్రశ్నించారు. దీనికి తోడు ఇప్పుడున్న పరిస్థి తుల్లో పిల్లల చదువులు కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అప్పులు చేసి పాఠశాల ఫీజులు చెల్లిస్తున్నారని వాపోయా రు.ఆకలితో అలమటిస్తూ అలుపెరగకుండా పనిచేస్తు న్న కార్మికుల కష్టాలనుగుర్తిం చి వెంటనే పెండింగ్ బకా యిలను విడుదల చేసి, ప్ర ధాన సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశా రు.మరి ముఖ్యంగా ఇప్పటి వరకు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులంద రినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల22నచలో విజయవాడ



కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లుపేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తశు ద్ధితో కార్మి కులు ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కారం చూపక పోతే భవిష్యత్తులో ప్రభు త్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్ట డంతో పాటు సమ్మెచేపట్ట డానికి సిద్ధంగా ఉన్నామని కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్య క్షులు రామాంజనేయులు, బాలకృష్ణ ,రంగధామప్ప, నాగరాజు, తిప్పేస్వామి, రమణ ,రమాదేవి ,ప్రసన్న, పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలిబి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి,జూన్:17:**రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పై వైకాపాకు చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని రాష్ట్ర మహిళలందరికీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవిలో గౌరవ ప్రదమైన స్థానంలో ఉన్న ఒక రాష్ట్ర మహిళా హోం మంత్రిపైనే వైసీపీకి చెందిన



మాజీ మంత్రి అమర్నాథ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మీడియా కు ఓ ప్రకటన లో తెలిపారు.మహిళల గౌరవాన్ని కించపరిచేలా గౌరవప్రదమైన రాజ్యాంగం పదవిలో ఉన్న ఓ మహిళా హోం మంత్రి వంగలపూడి అనిత పై వైసిపికి చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర తీవ్రంగా ఖండించారు.మహిళలను అవమానించేలా మాట్లాడడం ఏ మాత్రం మంచిదికాదన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను ఎవరు కూడా సమర్థించరని,దీనికి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తక్షణం స్పందించి గుడివాడ అమర్ నాథ్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ఉపాధ్యాయురాలిగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన అనిత ప్రస్తుతం కూటమి పార్టీలో మహిళల పక్షపాతిగా రాష్ట్ర హోం మంత్రిగానే కాకుండా రాజకీయాల్లో కొన్ని పర్యాయాలుగా ఆమె అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు.ఎవరితోనైనా రాజకీయ విభేదాలు ఉంటే వాటి విధానాలపై చర్చించాలే గాని వ్యక్తిగత దూషణల జోలికి వెళ్ళడం మంచిదికాదన్నారు. రాజకీయాల్లో ఇలాంటి కొందరి వ్యాఖ్యల వల్ల రాజకీయాల్లో హుందాతనం,నైతిక విలువలు బాగా దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలపై చేసే అనుచిత వ్యాఖ్యలతో సమాజంలో ఎంతో గౌరవంగా రాణిస్తున్న మహిళల మనోభావాలు పూర్తిగా దెబ్బతినేలా ఉన్నాయనీ వీటిని ఏ పార్టీ కూడా ఉపేక్షించకూడదన్నారు. వెంటనే వైసిపి అధినేత తక్షణం స్పందించి మాజీ మంత్రి అమర్నాథ్ పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాఖ్యలపై మాజీ మంత్రి అమర్నాథ్ రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని కూడా పూర్తిగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వ్యక్తులపై ప్రభుత్వం తీసుకోవాలని సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని పోలీసుఉన్నతాధికారులను ప్రత్యేకంగా కోరారు.

## ఇంటర్ విద్యార్థిని లకు ప్రభుత్వ ఉచిత పార్య పుస్తకాల పంపిణీ.....

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 17:** ప్రభుత్వం ఇంటర్ మీడియట్ విద్యా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ఉచిత ఇంటర్ పార్య పుస్తకాలను బుధవారం ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనితా వాణి ఇంటర్ ద్వితీయ విద్యార్థిని లకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వనిత వాణి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఉచిత ఇంటర్ పార్య పుస్తకాలు



విద్యార్థినిలు చక్కగా పెట్టుకోవాలని శ్రద్ధగా ఏనాటి పాఠం ఆనాడు చదువుకోవాలని అప్పుడు అర్థం చేసుకోగలరు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో లైబ్రరియన్ వెంకట రమణ మహిళా లెక్చరర్ జుబిన్ తాజ్, ప్రభాకర్, రామాంజునరెడ్డి కంబాల మల్లికార్జున పెద్దన్న వనిత సునీత తదితరులు పాల్గొన్నారు.

## ది అనంతపురం నైట్ మూవీ టీజర్ విడుదల చేసిన ఎమ్మెల్యేలు

**జూన్ 17 గోరంట్ల అంకుశం న్యూస్ :-** అనంతపురం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి చేతుల మీదుగా జి ఎం ఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ బ్యానర్ లో నిర్మాతగా గోరంట్ల మోహన్ రావు నిర్మించిన



ది అనంతపురం నైట్ డెమో ఫిల్మ్ టీజర్ ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జి ఎం ఎస్ మూవీ టీం ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏమి అవసరమో వాటిని జి ఎం ఎస్ గ్యాలరీ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను నిర్మాతగా జిఎం సురేష్ రావు చేస్తున్న కృషిని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా జిఎంఎస్ గ్యాలరీ ద్వారా అనేక చిత్రాలు రూపుదిద్దుకోవాలని ప్రజలకు మరిన్ని సేవలు అందాలని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా జి ఎం ఎస్ గ్యాలరీ సభ్యులు మాట్లాడుతూ అతి త్వరలో జి ఎం ఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఇది అనంతపురం నైట్ మూవీని విడుదల చేస్తామని మూవీ ఇన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మూవీ డైరెక్టర్ భాష. పెనుకొండ యాంకర్ రమేష్ . వెంకట్రాం. నటీనటులు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 16 :** ఉరవకొండ పట్టణంలోని న్యాక్ ఏ–గ్రేడ్ గుర్తింపు పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 - 27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శైలజ రాణి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ చదవడానికి అవసరమైన అన్ని వసతులు కార్పొరేట్ స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తోందని పేర్కొన్నారు. కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగాలు, జేకేసీ విభాగం చురుకుగా పనిచేస్తున్నాయని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సర్టిఫికెట్ కోర్సులు, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ (జాబ్ స్కిల్స్), ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ కోర్సుల్లో బి.ఏలో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, డిజిటల్ మార్కెటింగ్, బీకాం జనరల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, జువాలజీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు అవసరమైన సర్టిఫికెట్లతో కళాశాలను సందర్శించి తమ వివరాలను సంబంధిత విభాగాల్లో నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. మరిన్ని వివరాలకు జేకేసీ కోఆర్డినేటర్ నాగేంద్ర,అధ్యాపకులు సీతారాం గుప్తా,ప్రభాకర్‌లను సంప్రదించాలని ఆమె కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్